30న రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల గృహప్రవేశాలు

జిల్లాలో 36వేల ఇళ్లను ప్రారంభానికి సిద్దం చేయాలి

బొబ్బిలిలో జిల్లా స్థాయి గృహప్రవేశ కార్యక్రమం

గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బీఎం దివాన్

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల జగనన్న ఇళ్లలో ఈ నెల 30న సామూహిక గృహప్రవేశాలు జరగనున్నాయని గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి, జిల్లా ప్రత్యేకాధికారి బిఎం దివాన్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సామర్లకోట వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. బిఎం దివాన్ జిల్లాలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని వివరించారు. జిల్లాలో తొలివిడత 36,030 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 34,050 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటిని ఈ నెలాఖరుకి పూర్తి చేసి, ప్రారంభానికి సిద్దం చేయాలని ఆదేశించారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు, సుమారు 40వేల సోక్ పిట్స్ నిర్మాణంలో కూడా లక్ష్యాలమేరకు పూర్తి చేయాలని చెప్పారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు గృహనిర్మాణంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. ఈ ఇళ్లు పూర్తి కాగానే, రెండో దశ ఇళ్లను డిసెంబరు నాటికి పూర్తి చేసేందుకు తగిన రోజువారీ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బిఎం దివాన్ మాట్లాడుతూ, జగనన్న గృహనిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో చేపట్టిన ఈ గృహనిర్మాణ కార్యక్రమంలో, తొలివిడత ఇళ్లను ఆగస్టు 30న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో బొబ్బిలి జగనన్న లే అవుట్‌లో జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సామూహిక గృహ ప్రవేశాలకు మరో పది రోజులు మాత్రమే గడువు ఉందని, ఈ లోగా ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీనికోసం రోజువారీ లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతీరోజు కనీసం 300 ఇళ్ల స్టేజ్ అప్డేషన్ జరగాలని ఆదేశించారు. ఇసుక, సిమ్మెంటు, ఐరన్ లభ్యతపై ఆరా తీశారు. గృహనిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బిల్లులకు ఎక్కడా సమస్య లేదని చెప్పారు. ఈ నెలలో సుమారు రూ.900 కోట్లు బిల్లులు విడుదల కానున్నాయని తెలిపారు. కనీసం 25 పైబడి ఇళ్లున్న జగనన్న కాలనీకి స్వాగత ద్వారం నిర్మించాలని ఆదేశించారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా, దేశంలోనే రికార్డు స్థాయిలో ఒకేసారి రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని దివాన్ చెప్పారు. వేల కోట్ల రూపాయల ఖర్చుతో భూసేకరణ చేసి, మౌలిక వసతులను కల్పించి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా తొలిదశ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, పూర్తయిన కాలనీల ఫొటోలను, వీడియోలను సంబంధిత వెబ్‌సైట్‌లో వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మకమైన పిఎంఏవై అవార్డు ఈ సారికూడా మన రాష్ట్రానికే రావాలని, అందుకు గృహనిర్మాణ శాఖ అధికారులు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ వెరిఫికేషన్ బుధవారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, సోక్ పిట్స్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని దివాన్ సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.శ్రీనివాస్, హౌసింగ్ డిఇలు, ఏఈలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించబడ్డాయి. ఇందులో పలు కంపెనీలు ప్రాంగణ నియామకాలలో పాల్గొన్నారు. ఇందులో సినెర్జిస్ క్యాస్టింగ్ బీటెక్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులను, అపోలో రిటైల్ సంస్థ డిగ్రీ విద్యార్థులను, డబ్ల్యూ ఎన్ఎస్ బిఎస సి (బి జెడ్ సి, బై పి సి) వారిని మెడికల్ కోడింగ్ కి గాను, డెక్కన్ కెమికల్స్ బి ఎస్ సి (కెమిస్ట్రీ) వారిని వివిధ స్థానాలకి వారి వారి ప్రతిభ ని బట్టి ఎంపిక ఎంపికచేసుకున్నారు. ఇందులో అన్ని కంపెనీ ల వారు 250 మందిని ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సీతం లో ప్రాంగణ నియామకాలు నిర్వహించి నందుకు అన్ని కంపెనీల వారికీ అభినందనలు తెలియజేసేరు. మరిన్ని ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తామని తెలియజేసేరు. అనంతరం సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలు నిర్వించడం వల్ల ఎంతోమందికి ఉపాధి దొరుకుతుందని ఇంకా ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలియజేసేరు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్స్ ప్లేసెమెంట్ ఆఫీసర్స్ పర్యవేక్షణ లో నిర్వహించారు.

తాగునీరు వృధా కాకుండా చూడండి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణారావు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ పరిధిలో బలిజిపేట మెయిన్‌రోడ్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద త్రాగునీరు పైప్ లైన్ రిపేరే అవ్వటం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మునిసిపల్ చైర్మెన్ సావు వెంకట మురళీకృష్ణ రావు వెనువెంటనే పైప్ లైన్ మరమత్తులు పనులు దగ్గర ఉండి మున్సిపల్ సిబ్బంది తో రిపేర్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట 4వ వార్డ్ కౌన్సిలర్ తనయుడు పందిరపల్లి అమ్మర్ నాథ్, మునిసిపల్ ఫిట్టర్ కరోతు అప్పారావు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో మహాలక్ష్మీదేవికి సువర్ణ పుష్పార్చన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయం లో మహాలక్ష్మీదేవికి సువర్ణ పుష్పార్చన చేసారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ మహాలక్ష్మీదేవికి సువర్ణ పుష్పార్చన, ప్రత్యేక కుంకుమార్చన చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, సముద్రాల గురుప్రసాద్,గిరిజాప్రసన్న దంపతులు, కంచర్ల రాజేశ్వరరావు, రాధ దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

ఆసుపత్రులకు పది ఏసీ లు అందజేసిన యూనియన్ బ్యాంకు : కలెక్టర్‌కు అందజేత

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలోని రెండు ఆసుపత్రులకు పది ఎయిర్ కండిషన్డ్ యూనిట్లను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ సమకూర్చింది. ఈ మేరకు రూ.3.54 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన పది ఏ.సి.లను ఆ బ్యాంకు ప్రాంతీయ హెడ్ పి.నరేష్ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. నగరంలోని ఘోషాసుపత్రికి ఐదు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఐదు ఏ.సి.లను అందజేయాలని కోరారు. తమ బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి వీటిని అందజేశామని కలెక్టర్‌కు తెలిపారు. జిల్లా ఆసుపత్రులకు ఏ.సి.లు అందజేసిన యూనియన్ బ్యాంకు యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రీజనల్ డైరెక్టర్. జి నాగరాజు కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ రంగరాజు, జలగడుగుల కామేష్. అధ్వర్యంలోవినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆప్కాస్‌లో ఉన్న ఖాళీలన్నీ నిలిపివేసిన కార్మికుల కుటుంబాలకు భర్తీ చేయాలని, రావలసిన ప్రతి ఒక్క సదుపాయాలను వారికి సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె శ్రీను, టీ శ్రీను, కె చిరంజీవి, డి. మజ్జీరజు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అధ్యక్షతన సమావేశం

హాజరుకానున్న మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం: నియోజకవర్గ స్థాయి సమీక్షల్లో భాగంగా శనివారం బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అధ్యక్షతన జరిగే సమావేశంలో జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో పాటు, నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మునిసిపాలిటీ అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారు.

ఎమ్మెల్సీ కుంభా రవిబాబుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమింపబడిన, రాష్ట్ర ఎస్.టి కమిషన్ మాజీ చైర్మన్, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబు శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కార్యక్రమానికి హాజరై రవిబాబుని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన రవిబాబుని వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు ఎమ్.జగన్నాధం, వేపాడ మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-వెంటాడ : రిలయన్స్ ఫౌండేషన్ పశుసంవర్ధక శాఖ సం యుక్తంగా మండలంలోని ఇప్పల వలస గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 59 పశువులకి ఉచితంగా గర్భకోశ చికిత్సలు టీకాలు చేసి మందులు, మినరల్ మిక్చర్ పేకెట్స్ ఉచితంగా ఇచ్చారు.. కార్యక్రమములో పాటు చూడు తనిఖీలు11, ఈనిని తరువాత ఎదకి రానివి..13,గర్భ వాపు..5, సాధారణ వ్యాధులు 14, నట్టల నివారణ మందులు..12, ఇప్పటి వరకు ఎదకు రానివి..4 పరీక్షలు చేశారు. నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. అలాగే వర్షకాలంలో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలిపించారు. కార్యక్రమంలో చల్లపేటపశు వైద్యాధికారి బి అవినాష్, ఏ హెచ్ ఏ లు గోపాలమిత్ర, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి మంత్రి సంతోష్. తదితరులు పాల్గున్నారు.

గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర- గజపతి నగరం: మండలంలోని కొత్త బగ్గం కొనిస గ్రామాల్లో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో గోవిందమ్మ మాట్లాడుతూ వరి విత్తనోత్పత్తి లో మెలుకువలు ఆకు ముడత పోడ తెగులు కాటుక తెగులు మొదలైన వాటి యాజమాన్య పద్ధతులు వివరించారు ఎద వరి డ్రం సీడర్ ద్వారా విత్తె పద్ధతి ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు ఇలా చేయడం వల్ల ఖర్చు తగ్గి ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు వరిలో కాలి బాట లు తీయడం వల్ల సుడిదోమ ఉధ్రితిని తగ్గించవచ్చు ఉల్లికోడు నివారణకు కార్బో ఫ్యూరాన్ మూడు గ్రాముల గులుకులు లేదా పో రేట్ 10 గ్రాముల గుళికలు వాడడం ద్వారా నివారించవచ్చు అన్నారు అనంతరం ఏవో ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పంట పరిస్థితిలను మరియు నీటి లభ్యతను గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యటన

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని భోగాపురం, నందిగా ఆర్ బి కే కేంద్రాలను,గ్రామ సచివాల యాలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి .రాజశేఖర్ సందర్శించారు. భోగాపురంలో కొత్తగా నిర్మిస్తున్నరైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఉండేలా చూడాలని పై ఇంజనీరింగ్ అధికారులు ఆయన ఆదేశించారు. అనంతరం నందిగాం గ్రామాన్ని సందర్శించి ఎస్ డబ్ల్యూపీ షెడ్ లను సందర్శించి పరిశీలించారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన అమృత సరోవరం ట్యాంక్ ను దాని చుట్టూ ఏర్పాటు చేసిన గ్రీనరీని పరిశీలించి నందిగాం గ్రామ సర్పంచ్ గరే మురళిని అభినందించారు. సర్పంచ్ గరే మురళి పలు సమస్యలను చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సచివాలయంలో మొక్కలు నాటారు.గ్రామీణ నీటి సరఫరాచీఫ్ ఇంజనీర్ పి. గాయత్రి భోగాపురం గ్రామీణ నీటి సరఫరా అధికారులు వైకుంఠం నాయుడుతో జల జీవన మిషన్ పనులు గురించి చర్చించారు. పనుల నాణ్యతను, పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

మిరాకిల్ లో 'శాప్' సాఫ్ట్‌వేర్ పై శిక్షణ

విశాలాంధ్ర -భోగాపురం: మిరాకిల్ ఇంజ నీరింగ్ కళాశాలలో 'శాప్' సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ తరగతులు ప్రారం భించారు. 'శాప్' సాఫ్ట్వేర్ పై ఆరు సంవత్సరాల విశిష్ట అనుభవం ఉన్న సిహెచ్ యాదగిరి పాల్గొంటున్నారని మిరకిల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్జున్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ శాప్ సాఫ్ట్వేర్ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు ఈ అంశంపై శిక్షణను ఇచ్చి విద్యార్థులు అభివృద్ధికి దోహద పడడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. 'శాప్' శిక్షణా నిపుణుడు యాదగిరి మాట్లాడుతూ ప్రపంచంలోనే 80 శాతానికి పైగా కంపెనీలు 'శాప్' సాఫ్ట్వేర్ ఉప యోగించి తమ వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యని, 'శాప్' తో క్యారియర్ ప్రారంభ దశలోనే ఆరు లక్షల వార్షిక వేతనం ఉంటుందని అనుభవం కొద్దీ లక్షల్లో నెల జీతం ఉంటుందని అన్నారు. అలాగే ఈ కోర్సు నేర్చుకోవడం కూడా చాలా తేలిక కావున విద్యార్థులకు మనసుపెట్టి నేర్చుకోవాలని సూచించారు. అలాగే ఈ శిక్షణ తరగతులకు అయిన మొత్తం ఖర్చును మిరాకిల్ సాఫ్ట్వేర్ సంస్థ భరిస్తుందని ఈ సందర్భంగా కళాశాల అడ్మిన్ డాక్టర్ త్రినాధరావు చల్లా తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన సిఐ

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని వల్లంపూడి పోలీస్ స్టేషన్‌ను శృంగవరపుకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సూర్యా రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డు లు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం వీలుపర్తి రెవిన్యూలో వివాదంగా మారిన డిఫారం భూములను పరిశీలించి రైతులు, లీజుదారు బోసు రాజుతో మాట్లాడి భూ వివాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వీలుపర్తి, వావిలపాడు గ్రామాల రెవిన్యూ లో గల రాతి క్రసర్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ పరిశీ లనలో భాగంగా స్టేషన్‌ను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

పార్వతీపురం మన్యం

త్వరితగతిన గ్రామ సచివాలయాలు, ఆర్బికె, జిజిఎంపి పనులు పూర్తి చేయండి

ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్

విశాలాంధ్ర-సీతానగరం: గ్రామాల్లోని నిర్మిస్తున్న గ్రామసచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ కేంద్రాల నిర్మాణాలతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన అభివృద్ధి పనులపై సమీక్ష చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఐటీడిఏ ప్రోజెక్టు ఆఫీసర్ విష్ణుచరణ్ పిలుపునిచ్చారు.శుక్రవారం సీతానగరం మండలంలో మండల, గ్రామ ఇంజినీరింగ్ అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించారు.21సచివాలయుల వారీగా పనుల గూర్చి మండల, గ్రామ ఇంజినీరింగ్ సిబ్బందితో సమీక్ష చేశారు.జిజిఎంపి పనులను నిధుల కొరత లేదని, సర్పంచులను, గుత్తేదారులను ఒప్పించి పనులు పూర్తిచేయించాలని కోరారు.సకాలంలో పనులు పూర్తి చేయాలని, దీనిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో పార్వతీపురం పంచాయితీ రాజ్ ఎస్ఈ డాక్టరు కృష్ణయాజీ, డిఈ రత్నకుమార్,గ్రామీణ నీటిసరఫరా విభాగం డిఈ హనుమంతరావు, ఏఈలు గంటచంద్రమౌళి, ప్రవీణ్ కుమార్,ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, ఈఓపిఆర్డి వర్మ,సచివాలయంల ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

సాలూరు రైల్వే సర్వీసు పునఃప్రారంభంతో ఆనందం...



విశాలాంధ్ర-సాలూరు టౌన్: రైల్వే పునరుద్ధరణ కావడంతో సాలూరు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి సాలూరు నియోజవర్గ ప్రజలు రైల్వే సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు రైల్వే అధికారులు సాలూరు ప్రజల కోరిక సాలూరు రైలు సర్వీస్ పునరుద్ధరణ చేసి దాన్ని విశాఖ వరుకు సర్వీసును పెంచారు. అయితే రైలు వెయ్యడం ఆనందంగా వున్నా వేసిన రైలు సమయాల్లో మార్పు చేస్తే ఇంకా బాగుంటుందని ఇక్కడి ప్రజల ఆశ. విశాఖ నుండి వచ్చే సమయాల్లో ఇబ్బంది లేదు కానీ సాలూరు నుండి విశాఖ వెళ్లే సమయం వేకువ జాము 4 గంటలకు పెట్టడం వల్ల సాలూరు ప్రజలు, సాలూరు పరిసర గిరిజన ప్రాంత ప్రజలలో ఎక్కువశాతం మంది ఈ సమయంలో ఈ రైలు సర్వీస్‌ను ఉపయోగించుకోలేరు. ఎందుకంటే సాలూరు నియోజకవర్గం పాచిపెంట, మక్కువ, సాలూరు ఈ మూడు మండలాలు గిరి శిఖరాల గ్రామాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. అందువల్ల గిరిజన ప్రజలు ఎక్కువ దూరం నుంచి రాలేని పరిస్థితి. రైల్వే సౌకర్యం కలిగి ఉన్నా ఆ ప్రాంత ప్రజలు నోచుకోలేని పరిస్థితిలో ఉంటారని కావున రైల్వే ఉన్నతాధికారులు సమయం మారిస్తే బాగుంటుందని గిరిజన ప్రజలు, స్థానికులు, జనసేన నాయకులు, వారి అభిప్రాయం తెలియజేశారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కుంకుమపూజలు

విశాలాంధ్ర-సీతానగరం: శ్రావణమాసం వచ్చిందంటే శుక్రవారాలలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో దేవాలయాలను దర్శించి పూజలు చేస్తారు. మొదటి శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామీ ఆలయంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆద్వర్యంలో కుంకుమపూజలు నిర్వహించగా మహిళలు పెద్దఎత్తున శ్రీలక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. లచ్చయ్యపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో కూడా పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లి శ్రీలక్ష్మిదేవికి, శ్రీదుర్గాదేవిలకు పూజలు నిర్వహించారు.

మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు అందించాలి

కలెక్టర్, మన్యం జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులు నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: మారుమూల గ్రామాల్లో వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షులు నిశాంత్ కుమార్ అన్నారు. మారుమూల గ్రామాల్లో వైద్య సేవల ఆవశ్యకత ఉందని, ప్రణాళికా బద్ధంగా షెడ్యూలు తయారు చేసి వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా రెడ్ క్రాస్ సర్వ సభ్య సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో మంచి సేవలను రెడ్ క్రాస్ అందించిందని, ఇంకా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. స్థాపించిన ఏడాది కాలంలోనే మంచి కార్యక్రమాలు నిర్వహించారని అభినందించారు. రెడ్ క్రాస్ భవనం నిర్మించుటకు స్థలం కేటాయించుటకు సిద్ధంగా ఉన్నామని, భవన నిర్మాణానికి నిధులు సేకరించాలని సూచించారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం నుండి మూడు లక్షలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నుండి లక్ష రూపాయల సమకూర్చుతామని చెప్పారు. రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం. శ్రీరాములు మాట్లాడుతూ 13 నెలల కాలంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించామని, 10 మంది వివిధ అధ్యాపక వైద్యులు తమ సేవలను అందించారని, రూ. 60,000/- విలువైన ఉచిత మందులను, నిరుపేదలకు హైజీనిక్ కిట్లను, గిరిజనులకు 150 జతల కొత్త బట్టలు పంపిణీ చేసామని వివరించారు. వివిధ శిబిరాల్లో రక్త యూనిట్లను సేకరించి గర్భిణీ స్త్రీలు, దయాలసిస్ పేషెంట్లు, టైఫాయిడ్, మలేరియా పేషెంట్లు, యాక్సిడెంట్ పేషెంట్లు తదితరులకు అందించామని చెప్పారు. పేదలకు 4430 ఉచిత పౌష్టికాహార భోజన ప్యాకెట్లను పంపిణీ చేసామని తెలిపారు. సభ్యత్వ రుసుముగా రూ. 1,38,600/- సేకరించామని, జగదీశ్వర రావు 42 మంది సభ్యులను చేర్పించారని, బోటు రామకృష్ణ 38 మంది సభ్యులను చేర్పించారని చెప్పారు. ఈ సందర్భంగా బి. జయబాబు, బి. నాగభూషణరావు భవన నిర్మాణంకు లక్ష రూపాయల చొప్పున విరాళంగా అందిస్తామని ప్రకటించారు. ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ డి. రవీంద్రరావు, డాక్టర్ వై. వివేక్, డాక్టర్ ఎన్. దుర్గా ప్రసాద్, డా. స్వరూప్, డా. వై. ధీరజ్, కె. శ్రీరేఖ, డాక్టర్ కె. రాజీవ్, డా. వై. రజనీ ప్రియ, డాక్టర్ ఎం. సుబ్రమణ్యం, డాక్టర్ జి. ప్రభాకరరావు, 96 సార్లు రక్త దానం చేయడమే కాకుండా 2,500 మందిని రక్త దానం కోసం ప్రేరేపించడం, ఎక్కువ మందిని సభ్యులుగా నమోదు చేసిన బోటు రామకృష్ణ, సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొన్నా తాడ్డి రమేష్ తదితరులను సత్కరించారు. రెడ్ క్రాస్ కు మంచి ప్రోత్సాహమిస్తున్న జిల్లా కలెక్టర్ కు సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓటరు పునశ్చరణ

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: జిల్లాలో ముమ్మరంగా ఓటరు పునశ్చరణ కార్యక్రమం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి శుక్ర వారం జిల్లా కలెక్టర్ లతో ఓటరు పునశ్చరణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి ఓటరు విచారణ చక్కగా సాగుతుందన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళుతున్నారని, అన్ని అంశాలు నిర్దేశిత సమయం నాటికి పూర్తి చేయుటకు చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 7,70,144 మంది ఓటర్లు ఉన్నారని, 8,255 మంది నమోదు కాని ఓటర్లను గుర్తించామని, 1457 డుప్లికేట్ ఓట్లు, 1529 మార్పు చెందిన 4288 మంది మృతి చెందిన ఓటర్లను గుర్తించామని వివరించారు. ఓటరు జాబితాలో అవసరం లేదని గుర్తించిన 8009 ఓట్లు గుర్తించామని, వీటిపై ఇప్పటికీ 7910 దరఖాస్తులు తీసుకున్నామని, 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న గృహాలు 3727, వాటిలో 64,550 ఓట్లు ఉన్నట్లు గుర్తించి వాటిని పరిశీలించామని, 34,607 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. వంద సంవత్సరాలు వయస్సు దాటిన 71 మంది ఓటర్లను గుర్తించి విచారించామని అన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించు దిశగా దృష్టి సారించామని, ఆగస్టు 30 నాటికి పూర్తి చేయుటకు చర్యలు చేపట్టామని అయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు పాల్గొన్నారు.

కురుపాం లో విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ సరఫరా సంస్థ ఆద్వర్యంలో జరుగుతున్న విద్యుత్ సేవలు లో సమస్యలు పరిష్కారం నిమిత్తం ఏర్పాటైన కమిటీ శుక్రవారం గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. శ్రీకాకుళం ,విజయనగరం, విశాఖ ,తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి లలో ఈఫోరమ్ ద్వారా సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుల సమస్య ను ముందు గా స్థానిక విద్యుత్ శాఖ ఎఈఈ కి లిఖితపూర్వకంగా ఇవ్వాలని ,తర్వాత ఉచితకంప్లైంట్ కాల్ నంబర్ 1912కి పిర్యాదు చేయాలని అప్పటి కీ పరిష్కారం కానీ సమస్యలు,సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే తప్పనిసరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిఈఈ వివి.కిషోర్ ,ప్రిన్సిపాల్ ఉషారాణి ,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి 10వేలు ఆర్థిక సాయం



విశాలాంధ్ర-సాలూరు టౌన్: కిడ్నీ బాధితులకు తన వంతుగా ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న వైసీపీ నాయకులు జజ్జాపు సూరిబాబు. ఎస్.దుర్గాప్రసాద్(21) సాలూరులో ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. బంగారమ్మ కాలనీలో నివసిస్తున్నారు. ఈ అబ్బాయికి రెండు కిడ్నీలు చెడిపోయాయి. వీరి చికిత్సకై సుమారుగా 10 లక్షల వరకు ఖర్చవుతుందని విశాఖ వైద్యాధికారులు తెలిపారు. వీరి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది.ఈ విషయాన్ని దుర్గాప్రసాద్ మిత్రులు అలాగే వారి తల్లి వైసిపి నాయకులు జె.సూరిబాబుకు తెలియజేశారు. దీనిపై స్పందించి వారి తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని వారి తల్లిదండ్రులకు, మిత్రులకు వారి నివాసం వద్ద అందించారు. ఇంకా నాతోటి మిత్రులు, రాజకీయ నాయకులు, వారికి కూడా చెప్పి విరాళం సేకరిస్తారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓల సంఘం

జిల్లా అధ్యక్షుడు సామల

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని మండల విద్యాశాఖ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, బలిజిపేట ఎంఈఓ సామల సింహాచలం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భం గా కలెక్టర్ ను సామల సింహాచలం దుశ్శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా సామల విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు కేజీబీవీ విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను అందిం చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించా రన్నారు. పార్వతీపురం మన్యంజిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ఎంఈఓలు అందరూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ కృషి చేస్తామని సామల తెలిపారు.

దిశాయాప్ పై అవగాహన



విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యంజిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు , దిశా డిఎస్పీ ఎస్ ఆర్ హర్షిత ఉత్తర్వులతో దిశా పోలీస్ స్టేషన్ హెచ్‌సి లావణ్య వారియొక్క సిబ్బందితో కలిసి శుక్రవారం నాడు పార్వతీపురం పట్టణం లోని సురేష్ స్కూల్, వేదాంత కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్దులకు, పాతబస్టాండ్, ఆర్టిసి కాంప్లెక్స్, జనసంచారం రద్దీగా ఉండే పరిసర ప్రాంతాల వద్ద, విద్యర్ధినులకు, మహిళలకు దిశా యాప్ నమోదు,సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, మహిళలకు పిల్లల ప్రవర్తన తదితర అంశాల మీద అవగాహన కల్పించారు . అవగాహన ఏర్పరుచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా మహిళలపై జరుగుతున్నా నేరాల దృష్ట్యా వాటిని అరికట్టడానికి మహిళలు వాడే సెల్ ఫోన్లలో దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈయాప్ ఒక వజ్రాయుధం లాంటిదనిచెప్పి, వాటివల్ల కలిగే ప్రయోజనలు తెలియజేశారు. అందరి మొబైల్ ఫోన్లలో దిశాయాప్ డౌన్ లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో దిశా ఎచ్ సి లావణ్యతో పాటు దిశాపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీదుర్గాదేవి, దారగంగమ్మ అమ్మవార్ల ఆలయాల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని శ్రీదుర్గాదేవి, శ్రీదారగంగమ్మ అమ్మవార్ల ఆలయాలు శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయాయి. అమ్మవార్లను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేశారు. శ్రీదుర్గాదేవి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో సంప్రదాయంగా అలంకరించారు. ఆలయాల అర్చకులు రవి, అగ్నిహోత్రం రాజగోపాలాచార్యులు, గార్లపాటి మూర్తి తదితరులు శుక్రవారం తెల్లవారుజాము నుండి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల సభ్యులు అమ్మవార్ల దర్శనాలకు విచ్చేసిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీదారగంగమ్మ అమ్మవారిని పుణ్యగిరి దేవస్థానం చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, బోర్డు డైరెక్టర్లు గార్లపాటి సత్యసాయి, కోడూరు శ్రీనివాస్, జొన్నాడ నాగరాజు, గ్రామపెద్దలు దర్శించుకున్నారు.

మసీదు మరమ్మతులకు రూ.30వేలు మంజూరు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో నందిగాం గ్రామంలో గల మసీదు మరమ్మతులు చేసేందుకు గాను వక్ఫ్ బోర్డు నుంచి ముప్పై వేల రూపాయలు మంజూరు కావడం జరిగింది.ఆ చెక్కు ను బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు మసీదు కమిటీ సభ్యులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ గారు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కుంభ రవిబాబు ప్రమాణ స్వీకారం

హాజరైన ఎమ్మెల్సీ ఇందుకూరి, వేపాడ నాయకులు

విశాలాంధ్ర -వేపాడ: రాష్ట్ర ప్రభుత్వముచే గవర్నర్ కోటాలో ఇటీవల ఎమ్మెల్సీగా నియమింపబడిన, రాష్ట్ర ఎస్.టి కమిషన్ మాజీ చైర్మన్ ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబు శుక్రవారం విజయవాడలో శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భముగా ఆ కార్యక్రమానికి విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రగరాజు వేపాడ మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడులు హాజరై ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమములో, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు ఎమ్.జగన్నాధం సర్పంచులు, మురిపిండి గంగరాజు, చెలిబొ ని బాల బాబు, నాయకులు గండి శ్రీరామ్మూర్తి, అల బోని పైడి బాబు, ద్వారపూడి గంగు నాయుడు, సిరికి అప్పల సత్యం, నిరుజోగి శ్రీనివాస్, బొద్దు శ్రీనివాసరావు, భోజంకి శ్రీనివాసరావు, గోంప మల్లు నాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐటీ కాలనీ జగనన్న లేఔట్ ను పరిశీలించిన హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి దివాన్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం ఐటిఐ కాలనీ జగనన్న లేఅవుట్ ను హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి దివాన్ పరిశీలన చేశారు. ఈనెల 30న సామూహిక గృహ ప్రవేశాలు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసిన మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావును అభినందించిన దివాన్. కార్యక్రమంలో హౌసింగ్ డిఈలు రత్నాకర్, పి.అప్పయ్య, ఏఈ ఏ.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శిధిలావస్థలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు

భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

విశాలాంధ్ర -సీతంపేట: మండలంలో గల కె.గుమడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు స్కూల్ కాంప్లెక్స్ భవనాలు శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల పైకప్పు పెచ్చులూడుతోంది. వర్షాకాలంలో వర్షపు నీరు స్లాబ్, గోడల నుంచి రావడంతో భవన నిర్మాణం దెబ్బతినీ. అక్కడక్కడ స్లాబులు పెచ్చులూడుతూ దర్శనమిస్తున్నాయి. చలికాలం, ఎండాకాలం పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉన్నా, వర్షాకాలంలో మాత్రం విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పడంలేదు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 18 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ స్కూల్ కాంప్లెక్స్ కూడా నిర్వహిస్తున్నారు.

పాఠశాలకు ప్రహరీ లేదు

కె.గుమడ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మాణం లేదు. వెనక భాగాన పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో. గత వర్షాకాలంలో పాఠశాల ఆవరణలో పాములు సంచరించాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పాముల సంచారంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

పట్టించుకోని అధికారులు

కె.గుమడ ప్రాథమిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ విద్యాశాఖాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. పాఠశాల మరమ్మతులకు నోచుకోకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సీసీ రోడ్డు మంజూరుచేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

– శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు

నాయకత్వ పటిమను పెంపొందించేందుకే జయహో భారత్ : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం శివారు బెలగాంలో గల శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయహో భారత్ - ఇన్వెస్టర్ శిరోమణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాలల రీజనల్ ఇంచార్జ్ వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జోగారావుకి పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు తామంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తమ పాఠశాలకు రావడానికి కనీసం రోడ్డు మార్గం సరిగ్గా లేని దుర్భర పరిస్థితిని గతంలో ఎమ్మెల్యేకు విన్నవించుకొనగా తక్షణం స్పందించి మంచి సిసి రోడ్డు వేయించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన అయనకి పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరం కూడా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులలో మొదటి తరగతి నుంచే నాయకత్వ లక్షణాలను వెలికి తీసి వారిలో ఉత్తమ గుణాలను ప్రోత్సహించి ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించబడిన కార్యక్రమమే జయహో భారత్ - ఇన్వెస్టర్ శిరోమణి కార్యక్రమం అని అందులో భాగంగా ప్రతి తరగతి నుంచి ఉత్తమ నాయకత్వ లక్షణాలను కనపరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి క్లాస్ లీడర్లు గా బాధ్యతలను అప్పజెప్పి వారిలో మరింత నాయకత్వ పటిమను పెంపొందించేలా కృషి చేసేందుకు ఈ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయిన్ సమయంలో పాఠశాలకు విచ్చేసినప్పుడు వీరు నా దృష్టికి రోడ్డు సమస్యను తీసుకొనిరాగా అప్పుడు అందరికీ ఒక మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థుల శ్రేయస్సు కోరి అనతికాలంలోనే రహదారి నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. అలానే జయహో భారత్ కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఎందుకంటే స్వతంత్ర సమరయోధులు వారి జీవిత చరిత్ర గురించి పిల్లలకు తెలియజేసినట్లయితే వారిలో కూడా దేశంపై భక్తి భావన మరియు వారిలో కూడా నాయకత్వ ప్రతిభ, సమస్యను పరిష్కరించుకునే సామర్థ్యం, మానసిక దృఢత్వం తదితరు లక్షణాలను వారిలో అభివృద్ధి చేసిన వారై ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులు కొంతమందిని పేర్లను చెబుతూ వారి యొక్క త్యాగాలను, కష్టాన్ని విద్యార్థులకు వివరించి మీరందరూ కూడా చక్కగా చదువుకొని మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కూడా నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పాఠశాలలో నిర్వహించిన వివిధ ప్రతిభ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందచేశారు. విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ప్రిన్సిపాల్ బి. జగదీష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావసరాల మేరకు రోడ్ల విస్తరణ : వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ విజయనిర్మల

డిప్యూటీ స్పీకర్‌తో కలసి రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన

రూ.3.22 కోట్లతో పాల్ నగర్‌కు 80 అడుగుల రోడ్డు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజావసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రోడ్లు, ఇతర సౌకర్యాలను అభివృద్ధి చేస్తోందని మహావిశాఖ ప్రాంతీయ నగరాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. వి.ఎం.ఆర్.డి.ఏ. నిధులు రూ.3.22 కోట్లతో నగరంలోని రోడ్లు భవనాల కూడలి నుంచి పాల్ నగర్ వరకు చేపట్టనున్న 1.03 కిలోమీటర్ల రోడ్లు విస్తరణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలసి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో డిప్యూటీ స్పీకర్ నేతృత్వంలో వివిధ రకాల గ్రాంట్లతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఐదు మునిసిపల్ వార్డులతో పాటు పరిసర పది గ్రామాల ప్రజలకు కూడా ఎంతో సౌకర్యవంతంగా వుంటుందన్నారు. ఈ రోడ్డును రెండు లేన్ల బి.టి. రోడ్డుగా అభివృద్ధి చేసి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తామని, రోడ్డుకు ఇరువైపులా కాలువలు కూడా నిర్మించనున్నట్లు వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్ పర్సన్ వెల్లడించారు. నగర ప్రముఖులు వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో గత నాలుగున్నరేళ్ల కాలంలో గతంలో ఎన్నడూలేని రీతిలో నగర రూపురేఖలు మార్చే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వి.విజయలక్ష్మి, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, వి.ప్రభాకరరెడ్డి, తొగరోతు సంధ్యారాణి, దాసరి సత్యవతి, వి.ఎం.ఆర్.డి.ఏ. పర్యవేక్షక ఇంజనీర్ వి.భవానీ శంకర్, ఇ.ఇ. శ్యాంప్రసాద రావు, డి.ఇ. కార్తీక, ఏ.ఇ. ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు శ్రావణ శోభ

విశాలాంధ్ర-జామి: శ్రావణ మాసం ప్రారంభంతోపాటు మొదటి శుక్రవారం కావడంతో మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యమంత్రి అమ్మవారు ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన జామిలోని గ్రామ దేవత శ్రీఎల్లారమ్మ తల్లిని, కనకదుర్గమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లి, బంగారమ్మ తల్లి దేవతల ఆలయాలకు మహిళలు తరలి వచ్చి పసుపుకుంకుంలను సమర్పించుకున్నారు. స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రత్యేక అలంకరణ అనంతరం పూజలు నిర్వహించారు.

20న ఎపి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : ఎపి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి ఎండి గయాజుద్దీన్ తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్-1, 2 సర్వీసులకు కోచింగ్ కు అభ్యర్థుల ఎంపిక కోసం ప్రవేశ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో ఉన్న ఎపి స్టడీ సర్కిల్ బ్రాంచ్‌లలో త్వరలో ప్రారంభం కానున్న సివిల్ సర్వీసెస్, గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రామ్ కోసం రాష్ట్రంలో సుమారు 11,008 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష ఆగస్టు 20, 2023న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులో ఎంచుకున్న కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు వ్యక్తిగతంగా గత 10 రోజుల్లో మూడుసార్లు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించడం జరిగిందని, ఇంకా కొంతమంది అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోలేదని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తమ హాల్ టిక్కెట్లను %ఖజూర్ఎ౩ఖజూ౩టంం.ఱఅ% పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని అభ్యర్థించారు. పరీక్ష ఫిజికల్ మోడ్‌లో ఉంటుందని, ఓఎంఆర్ షీట్‌లో సమాధానం ఇవ్వాలని అన్నారు. పేపర్ మల్టిపుల్ చాయిస్ మోడ్‌లో ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్ష సమయం రెండు గంటలని, 100 ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు.

కిడ్నీ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి పంచాయతీ పరిదిలో ఉన్న చిల్లపాలెం గ్రామానికి చెందిన చిల్ల అప్పలనాయుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకునేవాడు. కొద్దిరోజుల క్రితం అప్పలనాయుడు మరణించాడు. అతనికి వైఎస్ఆర్ ఆరోగ్య భీమా వర్తించడంతో ప్రభుత్వం తరపన తక్షణ సాయంగా రూ.10వేలు మంజూరు అయింది. ఈనగదును శుక్రవారం గ్రామ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్ మజ్జిహరికృష్ణ, స్థానిక నేతలు పాండ్రంకి నాని, జొన్నాడ వాసు తదితరులు చేతులమీదుగా అప్పలనాయుడు భార్య కొండమ్మకు అందజేసారు.

ఎంపీడీవోగా శ్రీసాయి హర్ష

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణానికి చెందిన ముంజి శ్రీసాయిహర్ష ఎంపీడీఓగా ఎంపికయ్యారు. మూడు దశల్లో నిర్వహించిన పోటీ పరిక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిచి ఎంపీడీవోగా ఎంపికయ్యారు. స్థానిక పాలకొండ లో ఓంసాయి విద్యాసంస్థల్లో చదివి ఇంటర్‌లో 977 మార్కులు సాధించారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ పూర్తి చేసి 90శాతం మార్కులతో టాపర్‌గా నిలిచారు. రెండేళ్లుగా సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఎంపీడీవో ఉద్యోగాన్ని కైవశం చేసుకున్నాడు. వీరి తల్లిదండ్రులు చంద్రరరావు, ప్రభావతిలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

కోటదుర్గమ్మకు బంగారు ఆభరణాలు బహూకరణ

విశాలాంధ్ర-పాలకొండ : ఉత్కళాంధ్ర ఆరాధ్యదైవం అయిన కోటదుర్గమ్మకు పట్టణానికి చెందిన తిరుమల కనస్ట్రన్స్ వారు రూ.11లక్షలతో బంగారు కవచంతోపాటు కిరీటం, చక్రం, మకరతోరణాలు, ఉత్సవవిగ్రహ కవచం ఇంకా అమ్మవారికి అవసరమయ్యే ఆభరణాలు తయారు చేసి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల స్థలాలపై విచారణ జరిపించండి

– మండల సర్వసభ్య సమావేశంలో పట్టణ ఎంపీటీసీల డిమాండ్ – విచారణ నిర్వహిస్తామన్న ఎమ్మార్వో

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జగనన్న ఇళ్ల స్థలాల కేటాయింపుపై విచారణ జరిపించాలని ఎస్.కోట పట్టణ ఎంపీటీసీలు డిమాండ్ చేశారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడిగా వేడిగా సాగింది. ఈ సమావేశంలో వైసీపీ ఎస్ కోట పట్టణ ఎంపీటీసీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు మంజూరు చేసిన జగనన్న ఇళ్ల స్థలాలు ఎస్.కోటలో చాలా వరకు చేతులు మారిపోయారని, ఇప్పుడు 50% ఇళ్ల స్థలాలు అమ్మకాలు జరిగిపోయాయని, వాటిపై దర్యాప్తు చేయించి నిజాల నిగ్గు తేల్చాలని కోరారు. దీనిపై పరిశీలన చేస్తామని తహసిల్దార్ డి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అదేవిధంగా పలుచోట్ల అంగన్వాడి కేంద్రాలు పూర్తయ్యాయని, వాటిలోకి అంగన్వాడీలను మార్చాలని కోరారు. ఎస్.కోట తలారి సర్పంచ్ అరుంధతి మాట్లాడుతూ తమ గ్రామంలోకి ఇంటింటి కుళాయిలు వెయ్యాలని కోరగా మూడవ దశ పనుల్లో వాటిని వేయడం జరుగుతుందని రక్షిత మంచినీటి విభాగం ఇంజినీరింగ్ అధికారి సత్య కిషోర్ తెలిపారు. చామలాపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఆదిత్య క్వారీ వారు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, వాటిపై తహసీల్దారుకు రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా వాటిపై విచారణ చేయాలని కోరారు. అదే విధంగా అధికారులు తమ గ్రామానికి మంజూరైన ఏ ప్రభుత్వ పథక సమాచారాన్ని సర్పంచుకు చెప్పడం లేదని, ఇది పద్ధతి కాదని మండిపడ్డారు. దీంతోపాటు తమ గ్రామ పరిధిలో ఉన్న 34 చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని, అందుకే తమ గ్రామంలో భూ సర్వే చేపట్టలేదని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మార్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలోనే చామలపల్లి గ్రామసభ ఏర్పాటు చేసి భూ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఎంపీడీవో శేషుబాబు, పలు శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలి

డిఐఒ డాక్టర్ జగన్మోహనరావు



విశాలాంధ్ర-బెలగాం : సీజనల్ రోగాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. శుక్రవారం పార్వతీపురం మండలం పుట్టూరు, తాళ్ళబురిడి, పుట్టూరు, పెదబొండపల్లి గ్రామాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తాళ్ళబురిడిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. పలు అనారోగ్య లక్షణాలతో వచ్చిన వారికి నిర్వహించిన పరీక్షలు, అందజేసిన మందులు వివరాలు రికార్డులో పరిశీలించారు. గ్రామంలో జ్వర లక్షణాలతో ఎంతమంది ఉన్నారు, ఎంత మందికి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు అనే అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఎప్పటికప్పుడు సర్వే చేసి జ్వరాలతో ఉన్న వారిని గుర్తించి, ప్రాథమిక దశలోనే వైద్యం అందజేస్తే తీవ్రత లేకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆయన అక్కడ డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. అదేవిధంగా పుట్టూరులో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం వద్ద 104 వాహనంలో వైద్య పరికరాలు, మందులు తనిఖీ చేసి ప్రజలకు వీటిని ఆ యా సందర్భాల్లో వినియోగించాలన్నారు. అనంతరం పెదబొండపల్లి పిహెచ్సి లో వైద్య సిబ్బందితో డాక్టర్ జగన్మోహనరావు సమీక్ష నిర్వహించి పలు ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించి పురోగతి సాధించాలన్నారు.ఆసుపత్రి లో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారులు డాక్టర్ ఐశ్వర్య,డాక్టర్ అనూష,డాక్టర్ ధరణి,ఎఎమ్ఓ సూర్యనారాయణ,సూపర్ వైజర్స్,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఓటు అడిగే హక్కు మనకే ఉంది..

– హైదరాబాద్ కు దీటుగా విశాఖలో రాజధాని

పార్టీ కోసం పని చేసే వారికి అండగా ఉంటాం

–ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పని చేసే ప్రభుత్వానికే ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే హక్కు ఉంటుందని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. అందుకే నేడు ధైర్యంగా ప్రజల మధ్యకు వెళ్లగలిగే అర్హత వైఎస్సార్సీపీ నాయకులకు ఉందని చెప్పారు. శుక్రవారం విజయనగరంలోని తన నివాసం వద్ద నియోజకవర్గ జేసీఎస్ సమోదు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లకు పార్టీ తరపున బీమా చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన ముఖ్యమంత్రి జగన్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని అవాంతరాలు ఎదురైనా, మాట తప్పకుండా నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో కులమతాలు, రాజకీయాలు వంటివేవీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. దాని ప్రతిఫలమే నేడు గడపగడపకు వెళ్తున్న సమయంలో ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ఆదరణ అని తెలిపారు. దేశంలోనే అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని చెప్పారు.

రాజధానికి అడ్డంకులు కలిగిస్తున్నారు..

చంద్రబాబు రాజధాని అని చెబుతున్న అమరావతిలో సాయంత్రం 5 దాటితే టీ కూడా దొరకదని కోలగట్ల అన్నారు. అమరావతిని చూసి భయపడిన పెట్టుబడిదారులు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు సాహసించలేకపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత అతిపెద్ద పట్టణమైన విశాఖను రాజధాని చేస్తే పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుందని, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చని ముఖ్యమంత్రి జగన్ ఆలోచనగా తెలిపారు. మరో హైదరాబాద్ మాదిరి విశాఖ అభివృద్ధి చెందగలదని తెలిపారు. ఇదే జరిగితే జగన్ కు పేరు వస్తుందన్న అక్కసుతోనే ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. 2014లో జాబు కావాలంటే బాబు రావాలని, డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తానని నమ్మబలికిన చంద్రబాబు... వారందరినీ నిలువునా ముంచారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారందరికీ అండగా నిలిచామన్నారు.

ఆస్తులను అమ్మిన చరిత్ర అశోక్ ది..

నియోజకవర్గంలో అభివృద్ధిపై విమర్శలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలను తెలుసుకోవాలని కోలగట్ల హితవు పలికారు. అశోక్ హయాంలో ఒక్క ప్రభుత్వ విద్యా సంస్థ అయినా తెచ్చారా? అని ప్రశ్నించారు. తమ హయాంలోనే విజయనగరానికి జేఎన్టీయూ, వైద్య కళాశాల, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థలు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అశోక్ పాలనలో 9 వేల గజాలు ఉన్న విలువైన ప్రదేశంలో ఆర్డీఓ కార్యాలయ స్థలాన్ని అమ్మారని.. సర్కస్ గ్రౌండ్, పాత బస్టాండ్ దగ్గర ఉన్న క్యాటిల్ డిపో, రింగ్ రోడ్ లో డంపింగ్ యార్డ్ స్థలాలను సైతం విక్రయించారని తెలిపారు. వచ్చిన డబ్బులతో కోట చుట్టూ సుందరీకరణ, కోటలో మ్యూజియం అన్నారని.. నేడు అవి ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. తన హయంలో ఏ ఒక్క స్థలమైనా అమ్మానా? అని ప్రశ్నించారు. తాను ప్రభుత్వ స్థలాలు అమ్మినట్లు నిరూపిస్తే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. గతంలో అన్న క్యాంటీన్ల పేరుతో పేదలకు పెట్టే భోజనంలోనూ అవినీతికి పాల్పడ్డారని.. తాము నగరంలో ఆరు చోట్ల ఫుడ్ బ్యాంకులు పెట్టి ఉచితంగా భోజనం అందిస్తున్నామని.. ఎవరు గొప్ప? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలవాల్సిన అశోక్ గేటుకు తాళాలు వేసుకున్నారని.. తాము ప్రాణాలకు తెగించి ప్రజల మధ్యకు వచ్చి వారికి ధైర్యం చెప్పామని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ల నాలుగు నెలల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని కోలగట్ల తెలిపారు. సమస్యలు అనేవే లేకుండా చేస్తున్నామన్నారు. ఓర్వలేని తనంతోనే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందని, తెలుగుదేశం పార్టీ నామరూపాలు లేకుండా పోవడం తథ్యమన్నారు.

సచివాలయ కన్వీనర్లకు భరోసా..

సచివాలయ కన్వీనర్లు పార్టీ కోసం కష్టించి పనిచేస్తున్నారని, వారికి అండగా నిలిచేందుకే బీమా సదుపాయం కల్పిస్తున్నామని కోలగట్ల తెలిపారు. రూ.2.50 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ బీమా చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ అప్పగించిన పనులను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నాయకులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు ఆశపు వేణు, ఎస్వీవీ రాజేష్, సంగం రెడ్డి బంగారు నాయుడు, ముద్దాడ మధు, మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ, జోనల్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. ఆజాదీ క అమృత్ మహోత్సవాలలో భాగంగా అయ్య కోనేరు గట్టు ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. మేరీ మిట్టి, మేరీ దేశ్ నినాదంతో మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా చేపట్టాలని కోరారు. దేశ రక్షణలో అసువులు బాసిన నగరానికి చెందిన రౌతు జగదీష్ స్మారకార్థం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ దేశ రక్షణ, అభివృద్ధి పట్ల ప్రతి భారతీయుడు పాటుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన నా భూమి నాదేశం నినాదాన్ని అనుసరించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. 350 వరకు మొక్కలను నాటడం జరిగిందని, వాటిని పరిరక్షించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత సైనికోద్యోగి రౌతు జగదీష్ మృతి సంఘటనలు ఇంకా కళ్ళముందే కదలాడుతున్నాయని అన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని ఆ ప్రకారమే వారిని గౌరవించుకునే అవకాశం నేడు కలిగిందని అన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఈ దిశగా యువత మరింత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాటి స్వాతంత్రోద్యమంలో ప్రాణాలను, ఆస్తులను కోల్పోయి మనకు స్వేచ్ఛా వాయువులను అందించిన ఎందరో మహానుభావులకు వందనాలని అన్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగింపుగా ఆజాదీ క అమృత్ మహోత్సవాలు ఏడాది పొడవునా సాగుతున్నాయన్నారు. అందులో భాగంగా అయ్య కోనేరు ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హరితవనాలను పెంపొందించే విధంగా ఆదేశాలు ఇవ్వడంతో అనేక ప్రాంతాలలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. నగరంలో చెరువులు, పార్కులు, జంక్షన్లను అభివృద్ధి పరిచామన్నారు. అయ్య కోనేరును అందాల కోనేరుగా తీర్చిదిద్దామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రక్ ను నిర్మించామని, అలాగే విద్యుత్ దీపాలు అమర్చామని చెప్పారు. సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్ సింగ్ మాట్లాడుతూ జన్మభూమి కోసం ప్రాణాలర్పించిన రౌతు జగదీష్ అమరుడని అన్నారు. దేశ రక్షణ కోసం ఆయన అందించిన ధైర్య సాహసాలు మరువరానివని అన్నారు. ఆజాది క అమృత్ మహోత్సవాలు లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ శ్రీరాములు నాయుడు, రౌతు సింహాచలం, సరస్వతి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, వైసిపి నాయకులు నాయన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పండి : టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బోనెల

విశాలాంధ్ర - పార్వతీపురం : రానున్న సాధారణ ఎన్నికలలో వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని,టిడిపి గెలుపుకోసం నాయకులు కలిసికట్టుగా ఉండి పనిచేయాలని టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. గురువారంనాడు మండలంలోని ములగ గ్రామంలో కొత్త ఇంచార్జి పరిచయ కార్యక్రమంతో పాటు ఇంటింటికి వెళ్లి టీడీపీ కార్యక్రమాల్ని వివరించారు. వైఎస్సార్సీపీ వైపల్యాలని వివరించి అన్ని రంగాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వైపల్యం చెందడం జరిగిందని, రానున్న ఎన్నికలలో గద్దె దించాలని పిలుపునిచ్చారు. టీడీపి కార్యక్రమాలని, విజన్ 2047గూర్చి వివరించారు. మహిళశక్తి ద్వారా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహిళలు కోసం అమలు చేయనున్న పథకాలను క్లుప్తంగా వివరించారు.ములగలో కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళ శక్తి వాహనం ద్వారా మహిళలకి టీడీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న మహిళ పథకాలు గూర్చి మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి వివరించారు.మహిళలు టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు మహిళలకి గతంలో అమలుచేసిన పథ కాలను, 2024లో అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న పథకాలగూర్చి వివరించారు.ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు గొట్టాపు వెంకటనాయుడు, మాజీ జెడ్పీటీసీ గౌరీశ్వరి, దొగ్గ మోహన్, బోను దేవీ చంద్రమౌళి, శ్రీను, జి చంద్రమౌళి, బంకపల్లి అశోక్ కుమార్,మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గురువారం నాడు స్థానికపార్టీ కార్యాలయంలో సీతా నగరం, పార్వతీపురం పట్టణ క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, గుంట్రెడ్డి రవి కుమార్, రౌతు వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్లినిక్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - రామభద్రపురం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి ఉద్దేశంతో గ్రామాలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాలను నిర్మించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం తారాపురం గ్రామంలో 21 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన నవనిర్మాణ భారత్ కేంద్రమును మండల అధ్యక్షులు లక్ష్మణరావుతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు గ్రామాలను అభివృద్ధి చేయడమే మన ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. కోట్ల రూపాయలకు ఖర్చుపెట్టి పల్లెల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు. రోడ్లు, కాలువలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. అలాగే తారాపురం గ్రామ సర్పంచ్ బెవర రమణమ్మ, మండల ప్రాదేశిక సభ్యులు సునీత, గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. సూరన్న చెరువు నుండి పెద్దగడ్డ ఛానల్ వరకు మెటల్ రోడ్డు నిర్మించాలని, శివాలయం నుండి స్మశానం వరకు రహదారి నిర్మించాలని, మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు సిసి రోడ్ నిర్మించాలని, అలాగే మెయిన్ రోడ్ నుండి మంచినూరు కోనేరు వరకు రహదారి సౌకర్యం కల్పించి సిమెంట్ రోడ్డు నిర్మించాలని ఆయనను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి మీ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాల్ నాయుడు. వైకాపా నాయకులు ఏకనాథ్, కామేశ్వరరావు, పిల్లా శ్రీను, ఏ వెంకట్రావు, పంచాయతీరాజ్ డిఇ, అప్పారావు, ఏఈ రమేష్ నాయుడు, పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ గ్రీవెన్స్‌కు 39 ధరఖాస్తులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఎంప్లాయిస్ గ్రీవెన్స్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ఉద్యోగుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఉద్యోగుల గ్రీవెన్స్ లో 39 అర్జీలు అందాయి. ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల స్పందన కార్యక్రమానికి వచ్చే సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా అధికారులును జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, ఆర్.డబ్ల్యు.ఎస్.ఇంజనీర్ అధికారి ఓ. ప్రభాకర రావు, డ్వామా పిడి కె. రామచంద్ర రావు, డి. ఆర్. డి. ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

గడపగడప పనులు తక్షణమే పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం,/ సీతా నగరం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని, పూర్తయిన ప్రాధాన్యత భవనాలను వెంటనే అప్పగించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మండల ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవనాలు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు నిర్మాణ పరిస్థితులపై సీతాన గరం, బలిజిపేట మండల ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నిర్మాణాలు పూర్తయిన భవనాలలో జరుగుతున్న పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలను పది రోజులలో అప్పగించాలని ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు అన్నింటినీ పూర్తి చేయాలని, పనులు ప్రారంభం కాని చోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని తెలిపారు. పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించిన వారికి సకాలంలో పేమెంట్స్ జరుగుతున్నాయని, కావున సకాలంలో పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్. కృష్ణా జి, మండల ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం పూజల్లో మునిగి తేలిన మహిళా భక్తులు

అధిక సంఖ్యలో దేవాలయాలకు తరలి వెళ్లిన భక్తులు

విశాలాంధ్ర - వేపాడ : మొదటి శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని మండలంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు తరలి వెళ్లి భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించు కున్నారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని గృహాలను శుభ్రపరుచుకుని, ప్రత్యేక పూజా ఏర్పాట్లు పూర్తి చేసుకుని, వేకువ జామునే లేచి తలంటు స్నానాలు పూర్తి చేసుకుని, నూతన వస్త్రాలు ధరించి, మొదటి రోజు శుక్రవారం లక్ష్మీదేవి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆర్థిక స్తోమత గల భక్తులు అమ్మవారికి బంగారు కాసును సమర్పించుకుని పూజలు నిర్వహించుకోగా, నిరుపేదింటి మహిళలు అమ్మవారికి రకరకాల పూలు,పండ్లు సమర్పించుకొని పూజలు నిర్వహించుకొని తరించారు.బొద్దాం,గుడివాడ, సోంపురం, వల్లంపూడి గ్రామాల్లో గల శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి మండలం పీ.కే పాలవలస పంచాయతీ పాలవలస మరియు మెట్టబడి గ్రామంలో ఎం.పీ ల్యాడ్స్ 9.70.000 తొమ్మిది లక్షల డబ్బై వేల రూపాయలతో సి.సి రోడ్డు సి.సి డ్రైన్లు కు శంకుస్థాపన చేసిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం గారు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి. శ్రీనివాసనాయుడు గారు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ గారు ఈ సందర్భంగా విరు మాట్లాడుతూ గ్రామాల్లో తగిన వసతులు కల్పించడమే లక్ష్యంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు గౌరవ బొత్స సత్యనారాయణ గారు విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గౌరవ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారు విజయనగరం పార్లమెంట్ సభ్యులు గౌరవ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) గారు పనిచేస్తున్నారని ఇలాంటి నాయకుల నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ బైరెడ్డి లక్ష్మణరావు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రెల్లి శివ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెల్లి వెంకటేష్ వైస్ సర్పంచ్ బైరెడ్డి. సత్యం కన్వీనర్ గడి పాపారావు బైరెడ్డి రమేష బైరెడ్డి సూరు సత్యం వార్డ్ నెంబర్లు గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - సాలూరుటౌన్ : స్వాతంత్రలో అత్యంత కీలక పాత్ర పోషించి యువతలో స్ఫూర్తిని నింపి ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఉదయం "నేతాజీ సుభాష్ చంద్రబోస్" వారి వర్ధంతి సందర్భంగా "మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్" కార్యాలయంలో సభ్యులు అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పోరాట పటిమను పెంచిన స్వాతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. ఈ దేశం పట్ల యువత మేధావులు బాధ్యతతో వెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్, మరిపి రవి ఉమా శంకర్‌రాజు, జగన్మోహన్ పాల్గొన్నారు.

గుమ్మ సర్పంచ్ ఉప ఎన్నికకు సర్వం సిద్ధం

ఎంపీడీవో వివి శివరామప్ప

విశాలాంధ్ర - ఆగస్టు : మండలం లోని గుమ్మ సర్పంచ్ ఎన్నిక నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంపీడీవో వి.వి.శివరామప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 శనివారం నిర్వహించే ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా మండల ఇంజనీరింగ్ అదికారి ఎస్.నాగేశ్వరరావు, తొమ్మిది మంది సిబ్బంది ని నియమించటం జరిగిందని తెలిపారు. గుమ్మ పంచాయతీలో మొత్తం 1202 ఓట్లు ఉండగా మహిళా ఓటర్లు 629, పురుషులు 573 మంది ఉన్నారని వీరంతా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేటి రక్తదాతలే... రేపటి ప్రాణదాతలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక జిల్లా కేంద్ర గవర్నమెంట్ మహారాజా హాస్పిటల్ లో విజయనగరం యూత్ ఫౌండేషన్ , ఖజానా జ్యువెలరీ షోరూం ఆధ్వ ర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం కు విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తం నిల్వలు కొరత, ప్లేట్లెట్స్ తగ్గుతున్న తరుణంలో మరియు తలసేమియా వ్యాధి. గ్రస్తులకు కోసం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయ నగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తామాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖజానా జ్యువెలరీ షోరూం మేనేజర్ సతీష్ మాట్లాడుతూ నేటి రక్తదాతలే రేపటి ప్రాణదాతలుగా నిలుస్తారని, అత్యవసర సమయాల్లో రక్తం దొరకడం చాలా కష్టమవుతోందని, ఇటువంటి రక్తదాన శిబిరాల వల్ల కొరత తీరుతుందని, వచ్చిన యువకులు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. సేకరించిన రక్త నిల్వలు గవర్నమెంట్ మహారాజా హాస్పిటల్ బ్యాంక్‌కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్లు రామకృష్ణ, రవి, రమణ, కౌన్సిలర్ అప్పలనాయుడు, కిట్టు, యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, విజయ్, రఘు పాల్గొన్నారు

టిడిపి బూత్ ఇంచార్జిల వివరాలను అప్ లోడ్ చేసిన ఐ టిడిపి నాయకులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని 62 పోలింగు బూతులకు గాను 42బూతుల వివరాలు అప్ లోడ్ చేయడం జరిగిందని టీడీపీ అద్యక్షుడు కొల్లి తిరుపతిరావు తెలిపారు.శుక్రవారం టీడీపీ యాప్ బ్యాట్ లో బూతుల ఇంచార్జి వివరాలు, హౌసింగ్ మ్యాప్, ఓటర్ల నమోదు ప్రక్రియ తదితర వివరాలని ఐటిడిపి కో ఆర్డినేటర్లు కోరాడ నారాయణ రావు, అక్కేన శివలు దగ్గరుండి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాల హరి, బుడితి శ్రీను, బామినాయుని లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగటానికి స్త్రీ నిధి ఎంతోగానో ఉపయోగపడుతుంది

విశాలాంధ్ర - వంగర : మహిళలు ఆర్థికంగా ఎదగటానికి స్త్రీ నిధి రుణాలు ఎంతగానో ఉపయోగపడుతు న్నట్లు ఏరియా కో ఆర్డినేటర్ ఏ.చిరంజీవి,జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ మూర్తి అన్నారు. గురువారం నాడు మధ్యాహ్నం వంగర వెలుగు కార్యాలయంలో మండల సీఎఫ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వారు మాట్లాడారు. ఎస్‌హెచ్‌జీలు తమకు అవసరమైనప్పుడు స్త్రీ నిధి నుండి అవాంతరాలు లేని క్రెడిట్‌ను యాక్సెస్ చేయడానికి సౌకర్యవంతంగా ఉంటాయని, అంతే కాకుండా వడ్డీ రేట్ల వద్ద ఇతర వనరుల నుండి రుణం తీసుకోవలసిన అవసరం లేదన్నారు. స్త్రీ నిధి జీవనోపాధి కార్యకలాపాల కోసం క్రెడిట్ అవసరాలను తీర్చడానికి 48 గంటలలోపు రాష్ట్రంలోని సుదూర ప్రాంతాలలో ఉన్న మహిళలకు క్రెడిట్‌ను అందించగల స్థితిలో ఉందన్నారు. క్రెడిట్ లభ్యత ఎంఎస్, వివోలు గ్రేడింగ్‌తో ముడిపడి ఉన్నందున, స్త్రీ నిధి నుండి అధిక మొత్తంలో క్రెడిట్ పరిమితులను యాక్సెస్ చేయడానికి కమ్యూనిటీ వాటి పనితీరును మెరుగుపరచడానికి ఆసక్తిగా ఉందన్నారు. మహిళా సాధికారత సాధించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలిస్తున్నాయని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఇస్తున్న స్త్రీ నిధి రుణాలు వారి జీవనోపాధులను మెరుగు పరుసున్నాయని వివరించారు. సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబానికి చేదోడుగా నిలిచేలా చేస్తాయన్నారు.

తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగటానికి ఎంతగానో ఉపయోగ పడుతాయని పేర్కొన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి, 7 వ విడత జగనన్న తోడు, పీఎంజీ పి రుణాలు లక్ష్యాలను శతశాతం సాధించి మహిళలు అభివృద్ధి కి సహకరించాలని శతశాతం సాధించి మహిళలు అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలను "ఎ" గ్రేడ్ లో ఉండే విధంగా అందరూ వివోఏలు చిత్తశుద్ధి తో పని చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రతీ మండలం లో పాడి పశువులు 50 చొప్పున, అంతే కాకుండా పెరటి కోళ్ళు పెంపకం క్రింద మండలానికి 150 యూనిట్లు చొప్పున గ్రౌండింగ్ చేసి జీవనోపాధి క్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏ పీఎం చక్రపాణి, ఎఫ్ పీవో ఏ పీఎం గోవింద్, మండల సమాఖ్య అధ్యక్షరాలు భగవతి, కార్యదర్శి సుమతి, సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘ శతశాతం సాధించి మహిళలు అభివృద్ధి కి సహకరించాలని తెలిపారు.

అదే విధంగా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలను "ఎ" గ్రేడ్ లో ఉండే విధంగా అందరూ వివోఏలు చిత్తశుద్ధి తో పని చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రతీ మండలంలో పాడి పశువులు 50 చొప్పున,అంతే కాకుండా పెరటి కోళ్ళు పెంపకం క్రింద మండలానికి 150 యూనిట్లు చొప్పున గ్రౌండింగ్ చేసి జీవనోపాధి క్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏ పీఎం చక్రపాణి, ఎఫ్ పీవో ఏ పీఎం గోవింద్, మండల సమాఖ్య అధ్యక్షరాలు భగవతి, కార్యదర్శి సుమతి, సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మనోహరం మీ ప్రయత్నం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టదల ఉంటే ఏదైనా సాధించగలం అని నిరూపించారు సాలూరు పట్టణానికి చెందిన గోపిశెట్టి మనోహర్. గురువారం విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో మనోహర్ ఆర్టీఓగా ఎంపికయ్యారు. ప్రాథమిక విద్య స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బొబ్బిలి శ్వేతాచలపతి స్కూల్, ఇంటర్ హైదరాబాద్ శ్రీ చైతన్య సివిల్స్ అకాడమీలో, డిగ్రీ ఢిల్లీ జవహర్ లాల్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. తరువాత సివిల్స్ లో ఒకసారి ఇంటర్వ్యూ వరకు వెళ్లారు. ఆ ఇంటర్వ్యూలో ఎంపిక కానప్పటికీ, పట్టుదలతో మరల గ్రూప్స్ వ్రాసి ఆర్టీఓగా ఎంపిక కావడంతో, జిల్లాలో విద్యార్థులు అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. గోపిశెట్టి మనోహర్ ఆర్టీఓగా ఎంపిక అయిన శుభసందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శి ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ మనోహర్ కు అభినందనలు తెలియజేస్తూ, త్వరలో జరగబోయే వాసవీ క్లబ్ ప్రాంతీయ సమావేశంలో అభినందన సత్కారం చేస్తామన్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షులు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి కుమార్, శ్రీ పంచ ముఖాంజ నేయ స్వామి దేవాలయం కార్యదర్శి పెంటపాటి కామరాజు, అవోపా జిల్లా అధ్యక్షులు బందారు చంద్రశేఖర్, మండవిల్లి వెంకటరాజు, డిమ్స్ రాజు తదితరులు మనోహర్‌ను అభినందించారు.

42వ డివిజన్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 42వ డివిజన్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు కోలగట్ల తమ్మన్న శెట్టి, డాక్టర్ వి.ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల వివరాలను తెలియజేస్తూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పాలనతో సంతోషంగా ఉన్నారా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ చిన్నచిన్న రహదారి సౌకర్యాలు లేవని స్థానికులు చెప్పడంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తమ్మన్న శెట్టి, డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని అనేక సంస్కరణలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. పాలనలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా పథకాలను అందిస్తున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ఆశాజనకంగా సాగుతున్నాయి అన్నారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సెమినార్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ కేంద్రంలో ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ సివిఎస్ రవిద్రనాథ్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై శుక్రవారం అవగాహన కల్పించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు యువత ఉపాధి పొందడానికి సాఫ్ట్ స్కిల్స్తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కుడా చాలా అవసరం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. డా. సివిఎస్ రవీంద్రనాథ్ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యత, వాటిని మెరుగు పరుచుకోవడానికి మెళకువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్డిసి కళాశాల సమన్వయకర్త కె.భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై 36 వినతులు

వాటి పరిష్కారంపై అధికారులకు ఆదేశాలు

విశాలాంధ్ర - విజయనగరం : వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న, రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సర్వీసు సంబంధిత సమస్యలపై అందజేసిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి వినతులను స్వీకరించారు. పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించగా, పలువురు ఉద్యోగులు వ్యక్తిగత సమస్యలకు సంబంధించి వినతులు అందించారు. ఉద్యోగులు అందించిన వినతులపై నేరుగా ఆయా జిల్లా అధికారులతో మాట్లాడి నిబంధనల మేరకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్టీసీలో పనిచేస్తున్న పలువురు మహిళా ఉద్యోగులు తమకు రాత్రి వేళల్లో డ్యూటీలు వేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని విన్నవించగా వారికి సాధ్యమైనంత మేరకు ఉదయం వేళల్లో డ్యూటీలు వేసి రాత్రి వేళల్లో యువ ఉద్యోగులకు డ్యూటీలు వేసే అంశం పరిశీలించాలని జిల్లా ప్రజారవాణా అధికారికి సూచించారు. నాలుగో తరగతి ఉద్యోగులకు నగదు రహిత వైద్యం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సంఘం అధ్యక్షుడు ఎం.గంగాప్రసాదరావు, కార్యదర్శి చందక శ్రీనివాసరావు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి స్పందనకు 36 వినతులు అందాయి. వీటిలో అత్యధికంగా వైద్య ఆరోగ్యశాఖ, మహిళాశిశు సంక్షేమశాఖ, గ్రామ వార్డు సచివాలయ శాఖ, ట్రజరీ శాఖలకు సంబంధించి వున్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఖజానా అధికారి ఆర్.ఏ.ఎస్.కుమార్, బి.సి.సంక్షేమ అధికారి యశోధనరావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డా.అప్పలరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి నారాయణ పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్సార్ పొలంబడిలో కలుపు నివారణ

విశాలాంధ్ర - పాచిపెంట : అధిక దిగుబడికి కలుపు నివారణ అంశము చాలా ముఖ్యమైనదని కలుపు ఎక్కువగా ఉండడం వలన 20 నుండి 30 శాతం వరకు దిగుబడులు తగ్గనున్నట్లు అలాగే వేసిన ఎరువులలో కూడా 30% వరకు పంటకు అందకుండా పోయే అవకాశం ఉన్నట్లు పరిశోధనలో తేలిందని వ్యవసాయ అధికారి తిరుపతి రావు అన్నారు చెరుకుపల్లి గ్రామంలో వరి పంట పొలంబడిలో మాట్లాడుతూ రైతులు కలుపు విషయంలో జాగ్రత్తలు పాటించాలని ముందుగా పొలాన్ని దున్ని తొలకరి మొదటి వర్షాలకు పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని 40 రోజులలో కలియ దున్ని పది రోజుల తర్వాత పంటదమ్ము చేసుకుంటే కలుపును 70 శాతం వరకు నివారించుకోవచ్చని పంటకాలం మొదటి 30 రోజులు కలుపు లేకుండా చూసుకోవడం అత్యంత ప్రాముఖ్యమైన అంశమని తెలిపారు రైతులు కలుపు నివారణకు నేరుగా రసాయనాలు వాడకుండా వేసవి దుక్కులు పచ్చిరొట్ట విత్తనాలు దమ్ముకి పంటదమ్ముకి మధ్య వ్యవధి ఉంచడం కోనో వీడర్ వాడటం మనుషుల ద్వారా కలుపు నివారణ అవంతి పద్ధతులపై ఆధారపడి ఆఖరి అస్త్రంగా మాత్రమే రసాయనాల ద్వారా కలుపు నివారణ చేపట్టాలని కోరారు ప్రెటిలా క్లోర్ ఆల్ మిక్స్ లేదా సాతి లాంటి మందులను పొడి ఇసుకలో కలిపి భూమిలో తేమ ఉన్నప్పుడు మాత్రమే వరి పంట నాటిన రెండు మూడు రోజుల లోపు మాత్రమే వేసుకోవాలని తెలిపారు

మొక్కల సాంద్రత- పొటాష్ ఎరువు

ఖరీఫ్ సీజన్లో ఒక చదరపు మీటరుకు కనీసం 33 కుదుర్లు ఉండేటట్లుగా నాటుకుని దమ్ములో కచ్చితంగా 17 కిలోల పొటాష్ మరియు 50 కిలోల యూరియా తప్పనిసరిగా వేసుకుంటే దిగుబడులు రెండు నుండి మూడు బస్తాలు పెరగడమే కాకుండా పొటాష్ ఎరువు పంటను చీడపీడల నుండి రక్షిస్తుంది కావున రైతులందరూ తప్పనిసరిగా పోటాష్ ఎరువు వాడుకోవాలని కోరారు నాట్లు వేసేటప్పుడు తేలికపాటి నాట్లు వేసుకోవాలని రెండు లేదా మూడు మొనలను మాత్రమే ఒక కుదురుకు ఉండేటట్లు చూసుకోవాలని నారు చివర్లు తుంచి నారు శుద్ధి చేసిన పిదప నాటుకోవాలని విఏఏ నాగమణి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

అడ్డురి సీతబాబును పరామర్శించిన ఎయిమ్ వ్యవస్థాపకులు సునీల్‌కుమార్

విశాలాంధ్ర - చీపురుపల్లి : మండలం, చీపురుపల్లి హెడకోర్టర్ లలో విజయనగరం జిల్లా ఎయిమ్ (అంబేద్కర్ ఇండియా మిషన్) ఇంచార్జి అడ్డురు సీత బాబు గారి తండ్రి గారు అడ్డూరి అప్పారావు స్వర్గస్తులైనారు. వారి కుటుంబంను ఓదార్చుటకు ఎయిమ్ స్థాపకులు పివి సునీల్ కుమార్, డిజిపి అగ్నిమాపక శాఖ (ఫైర్)తేది 18-08-2023 దిన వారి స్వగృహమునకు విచ్చేసి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రఘడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎయిమ్ సైనిక్ కన్వీనర్, త్వకాండో శ్రీను గారు, విజయనగరం జిల్లా ఎయిమ్ కన్వీనర్ కెల్ల బీమారావు గారు, గుర్ల మండల ఎయిమ్ కన్వీనర్ తలే. నారాయణప్పుడు గారు , ఎయిమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. వి. రమణ గారు, బొబ్బిలి వేదాంత డవలెపర్స్ మేనేజంగ్ డైరెక్టర్ కోట సురేష్ గారు, విజయనగరమ్ జిల్లా ఎయిమ్ కో కన్వీనర్లు లోపింటి లక్ష్మణరావు, దివకాల సూర్యనారాయణ, దండాసి జగదీశ్ గారు, పట్టణ కన్వీనర్ సొంత్యాన అప్పారావు గారు, మెరకముడిదాం, చీపురుపల్లి, గరివిడి,నెల్లిమర్ల రామభద్రపురం బాడంగి బలిజిపేట మండలాల కన్వీనర్లు సిర్లి రాము, సాకేటి ఏలీయా, సాకేటి వంశీ,బూసరి అప్పలరాజు, నేతల చక్రవర్తి, రేగిడి శివ, పొట్నూరు రామన్న, ఉత్తరావల్లి తవుడు ముగడ లోకేష్ ఎగోటి మురళి వివిధ మండలాల కో కన్వీనర్లు, గ్రామ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.